
మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మన గళం
దిన పత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర    సంపుటి : 08    సంచిక : 224    శుక్రవారం    20 - 02 - 2026    పేజీలు: 8    వెల: 4

## రాష్ట్ర బడ్జెట్‌పై జగన్ ఘాటు విమర్శలు



2 లో..

## ప్రపంచ ఆహార భద్రతలో భారత్ కీలక పాత్ర



- మడగాస్కర్‌కు పోషక బియ్యం గింజల ఎగుమతి
- పోషణ సామర్థ్యానికి నిదర్శనం
- రైతుల సమృద్ధికి కొత్త దిశ

న్యూఢిల్లీ, 19 ఫిబ్రవరి : మనగళం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆహార భద్రతకు బలమైన, విశ్వసనీయ స్థంభంగా ఎదుగుతోందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో హర్యానా నుంచి మడగాస్కర్‌కు ఏడు వేల మెట్రిక్ టన్నుల పోషక బియ్యం గింజలను ఎగుమతి చేయడం దేశ సామర్థ్యాన్ని చాటిందన్నారు. పోషక బియ్యం గింజలు అనేవి విటమిన్లు,

2 లో..

## ఏఐ వినియోగానికి సమగ్ర మార్గరేఖ అవసరం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ





- అనైతిక వినియోగానికి అపరిమిత అవకాశాలపై హెచ్చరిక
- మానవ విలువలతోనే సాంకేతికతకు సరైన దిశ
- పారదర్శక భద్రతా నియమాలపై ప్రధాని సూచనలు

న్యూఢిల్లీ, 19 ఫిబ్రవరి : మనగళం: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో అనైతిక ప్రవర్తనకు అపరిమిత అవకాశాలు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అందుకే ఏఐ వినియోగానికి సమగ్ర

2 లో..

## ఏపీ బార్ కౌన్సిల్ కౌంటింగ్ ప్రక్రియపై...
# వింతపోకడ !




- తాడి పత్రిలో యలమంజుల మెజార్టీని జీర్ణించుకోలేని ఓ ప్రత్యర్థి
- తన బంధువు ఓటు కూడా తనకు పడలేదంటూ రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు
- ఓట్లు అన్ని కూడా పక్కన పెట్టి ఆఖరిలో నిర్ణయం తీస్కుంటామన్న రిటర్నింగ్ ఆఫీసర్
- అంగీకరించని ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు ఏజెంట్
- 45 నిముషాలు ఆగిపోయిన కౌంటింగ్ ప్రక్రియ



మనగళం, కర్నూలు లీగల్ : ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఉత్కంఠంగా సాగుతుంది. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా తాడిపత్రిలో గందరగోళం నెలకొంది. పోటీలో ఉన్న యలమంజుల బాలాజీకి మెజార్టీ రావడంతో జీర్ణించుకోలేని మరో ప్రత్యర్థి వింతపోకడకు తెరలేపాడు. దీంతో కౌంటింగ్ ప్రక్రియ గందరగోళంగా మారింది. దాదాపు 45 నిమిషాలు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. వివారాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రిలో వాస్తవానికి యలమంజుల బాలాజీ 31 ఓట్లతో మొదటి స్థానం ఉన్నాడు. తాడిపత్రి కౌంటింగ్ ముగియగానే కాంటెస్టెంట్ రీ ఎలెక్షన్ కు డిమాండ్ చేశారు. అన్ని ఓట్లు స్కెచ్ పెన్ తో రాసారని... తనకు దగ్గరి రిలేటివ్ వరుసకు మా మామ అయిన వ్యక్తి తనకు ఓటు వేసాడని... ఆయన ఓటు కూడా తనకు పడలేదని ప్రత్యర్థి వాదన. రీ ఎలెక్షన్ పెట్టాలని ప్రత్యర్థి డిమాండ్ చేస్తూ రిటర్నింగ్ ఆఫీసర్ జస్టిస్ శేషసాయితో వాదనకు దిగారు. దీంతో రిటర్నింగ్ ఆఫీసర్ జస్టిస్ శేషసాయి ఈ ఓట్లు అన్ని కూడా పక్కన పెట్టి ఆఖరిలో నిర్ణయం తీస్కుంటామని చెప్పడంతో అక్కడే ఉన్న ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు ఏజెంట్ ససేమిరా అన్నారు. తాము ఏ మాత్రం ఒప్పుకోమంటూ రిటర్న్ ఆఫీసర్ నిర్ణయాన్ని తప్పు పట్టారు. ఏజెంట్ వాదనలు రిటర్నింగ్ ఆఫీసర్ పరిగణలోకి తీసుకోలేదు. అప్పుడే కౌంటింగ్ హాల్ లోకి వచ్చిన బాలాజీ యలమంజుల నిబంధనలు పాటించాలని రిటర్నింగ్ ఆఫీసర్ కు విన్నవించారు. అదేవిధంగా మరో అబ్జెక్షన్ రైజ్ చేసాడు యలమంజుల. తాడిపత్రి ఓట్లు కంటే ముందు అనంతపురం ఓట్లు ని పక్కకు పెట్టాలని సూచించారు. అక్కడ ఓ వ్యక్తికి 340 ఓట్లు రావడం... దానికి అనంతపురం బార్ ప్రెసిడెంట్ కూడా సహకరించడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్స్ కి కనీసం ఐడీ కార్డు లేకుండా ఓటు వేయడానికి అనుమతించడం ఎంత వరకు న్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలక్షన్స్ నియామావళి ప్రకారం ఎలక్షన్స్ సెంటర్ ఒకటే ద్వారం ఉండాలని, అయితే అనంతపురం బార్ అసోసియేషన్లో ఎగ్జిట్ నుంచి కూడా ఓటర్లను అనుమతించడం ఏమిటని ప్రశ్నించారు. అనంతపురంలోనూ రీ ఎలెక్షన్ పెట్టాలని యలమంజల రిటర్నింగ్ ఆఫీసర్ జస్టిస్ శేషసాయికి విన్నవించగా అనంతపురం బార్ నుంచి బరిలో ఉన్న నారాయణరెడ్డి సైతం సమర్థించారు. బాలాజీ ఎలమంజుల చెప్పేది నిజమేనని, ఎలక్షన్లో అవకతవకలు జరిగాయని, రీ ఎలక్షన్ కండక్ట్ చేయాంటూ నారాయణరెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్ కు విన్నవించగా సానుకూలంగా స్పందించారు. ఈ వాదనలు విన్న రిటర్నింగ్ ఆఫీసర్ శేషసాయి, జస్టిస్ కృప సాగర్.... ప్రత్యర్థి వాదనను తోసిపుచ్చారు. మీకు ఏమైనా అనుమానాలు ఉంటే బ్యాలెట్ పేపర్ పైన ఉన్న నంబర్లు చెక్ చేసుకోమని సూచించారు. వెంటనే ప్రత్యర్థి..... బాలాజీ ఎలమంజుల, అల్లూరి రామి రెడ్డి బ్యాలెట్ పేపర్స్ సీరియల్ నంబర్స్ వెరిఫై చేశారు. అన్ని కరెక్ట్ గా సీరియల్ వైస్ గా ఉన్నాయని తేలడంతో అయోమయంలో పడ్డారు ప్రత్యర్థి. దీంతో రిటర్నింగ్ ఆఫీసర్.... ఎలక్షన్ ప్రాసెస్ ఆపడం రూల్స్ కి వ్యతిరేకమని నిర్ధారించారు. ఎలక్షన్ కౌంటింగ్ కొనసాగించారు. అయితే ఈ గందరగోళానికి తెరలేపిన ప్రత్యర్థి తీరుపై కొందరు లాయర్లు అసహనం వ్యక్తం చేశారు. ఇతరులకు మెజార్టీ వస్తే జీర్ణించుకోలేరా అంటూ నిట్టూర్చారు. ఎన్నికల సందర్భంగా తలెత్తిన అభ్యంతరాలు, అవకతవకల ఆరోపణల నేపథ్యంలో, సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించిన అనంతరం మాత్రమే అనంతపురం బార్ ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటామని రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించారు. ఎన్నికల పారదర్శకతను, నిష్పక్షపాతతను కాపాడుటకు సీసీ కెమెరా రికార్డింగులు ముఖ్య ఆధారంగా పరిగణించబడతాయని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలవిశ్లేషణ అనంతరం తగిన నిర్ణయం ప్రకటిస్తామని రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించారు. ఎట్టకేలకు తాడిపత్రి బార్ కౌన్సిల్ కౌంటింగ్ ప్రక్రియపై నెలకొన్న గందరగోళానికి తెరపడింది.

## ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ దిశ




- ఢిల్లీలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొననున్న సీఎం
- అంతర్జాతీయ సంస్థలతో కీలక ఒప్పందాలకు శ్రీకారం
- యువత నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యం

న్యూఢిల్లీ, 19 ఫిబ్రవరి,మన గళం: ఆంధ్రప్రదేశ్‌ను కృత్రిమ మేధస్సు రంగంలో అగ్రగామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఢిల్లీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 20న ఢిల్లీలోని భారత్ మండపం లో జరిగే 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆయన

2 లో..

## త్వరలో డీఎస్సీ ప్రకటన: సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలపై చర్చ


- ప్రాజెక్టు ఆమోద బోర్డు సమావేశంలో వేతనాల అంశం
- సమగ్ర శిక్షలో జీతాలు దక్షిణాదిలోనే అత్యధికమన్న మంత్రి నారా లోకేష్
- కర్నూలుపై ప్రత్యేక దృష్టితో మరో డీఎస్సీ హామీ



అమరావతి, 19 ఫిబ్రవరి ,మన గళం: త్వరలోనే డీఎస్సీని ప్రకటిస్తామని, సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాల పెంపుదలపై ప్రాజెక్టు ఆమోద బోర్డు సమావేశంలో చర్చిస్తామని రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ నిర్వహణ సిబ్బంది, ఇతర ఉద్యోగుల జీతాల పెంపుదలపై వచ్చే బోర్డు సమావేశంలో

2 లో..

# ప్రపంచ ఆహార భద్రతలో భారత్ కీలక పాత్ర




ఖనిజాలు వంటి పోషక పదార్థాలతో సమృద్ధిగా తయారుచేయబడినవి. ఇవి కుపోషణ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ ఎగుమతి ద్వారా భారత్ ప్రపంచ దేశాలకు పోషకాహార భద్రత అందించే దిశగా ముందడుగు వేసిందన్నారు. ఆత్మనిర్భర వ్యవసాయం, రైతుల ఆదాయ వృద్ధి, సాంకేతిక పురోగతి అనే మూడు లక్ష్యాలతో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివరించారు. రైతులు ఉత్పత్తి చేసే ధాన్యాలకు అంతర్జాతీయ మార్కెట్లలో పెరుగుతున్న డిమాండ్ దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తున్నదన్నారు. వికసిత భారత లక్ష్య సాధనలో భాగంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా, ప్రపంచ దేశాలతో సహకారాన్ని విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పోషక బియ్యం ఎగుమతి భారత ప్రతిష్ఠను అంతర్జాతీయ వేదికపై మరింతగా పెంచిందని తెలిపారు.

# వరి ధాన్యం ధరల స్థిరీకరణ రైతులకు భరోసా



విజయవాడ, 19 ఫిబ్రవరి : మనగళం: వరి ధాన్యం ధరల స్థిరీకరణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అన్నదాత కష్టానికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు నష్టపోకుండా గరిష్ఠంగా 75 కిలోల బస్తాకు రూ.1900 వరకు ధర కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు నేరుగా తమ పంటను విక్రయించుకునేలా సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల పంటకు సరైన మద్దతు ధర లభించేలా పర్యవేక్షణను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జరిగే విధానాన్ని అమలు చేస్తున్నామని, పారదర్శక వ్యవస్థ ద్వారా రైతులకు లాభం చేకూరేలా చూస్తున్నామని వివరించారు. ధరలలో ఏవైనా లోపాలు తలెత్తితే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతు బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అన్నదాత సంతోషమే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# త్వరలో డీఎస్సీ ప్రకటన: సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలపై చర్చ

చర్చించి, కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరుపుతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర భాగస్వామ్యంతో అమలవుతోందని, ఖర్చులో అరవై శాతం కేంద్రం, నలభై శాతం రాష్ట్రం భరిస్తున్నందున ఏ నిర్ణయం తీసుకున్నా కేంద్ర అనుమతి అవసరమని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పారు. కర్నూలు జిల్లాలో సీజనల్ వసతి గృహాల మంజూరుపై సభ్యులు చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ, అవసరమైన మేరకు వంద శాతం వసతి గృహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. ఆలూరు, ఆదోని, మంత్రాలయ ప్రాంతాల వెనుకబాటుతనాన్ని ప్రత్యక్షంగా గమనించానని, ఆ ప్రాంతానికి అదనపు ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. గత ఏడాది నిర్వహించిన డీఎస్సీలో కర్నూలు జిల్లాకు అధిక ఉపాధ్యాయ స్థానాలు మంజూరు చేసినప్పటికీ ఉపాధ్యాయ–విద్యార్థుల నిష్పత్తి ఇంకా మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో ప్రకటించే మరో డీఎస్సీలో కర్నూలు పార్లమెంటు పరిధిపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యా మరియు ఉపాధి అవకాశాలను విస్తరించనున్నట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

# ఏఐ వినియోగానికి సమగ్ర మార్గరేఖ అవసరం



మార్గరేఖను రూపొందించడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. మానవ విలువలు, సరైన మార్గదర్శకత్వం లేకుండా సాంకేతికతను వినియోగిస్తే అది స్వీయ విధ్వంసానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సు 2026లో భాగంగా నిర్వహించిన నాయకుల ప్లీనరీ సమావేశంలో ప్రసంగించిన ప్రధాని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు స్పష్టమైన దిశ, బాధ్యతాయుత వ్యవస్థ అవసరమని చెప్పారు. డేటా సార్వభౌమత్వాన్ని గౌరవిస్తూ పారదర్శక భద్రతా నియమాలను రూపొందించాలని సూచించారు. సాంకేతిక పురోగతితో పాటు నైతిక బాధ్యత కూడా సమానంగా ఉండాలని స్పష్టం చేశారు. “భారత్ బుద్ధుడు జన్మించిన దేశం. సరైన ఉద్దేశం ఉంటేనే సరైన నిర్ణయాలు ఉంటాయని బుద్ధుడు చెప్పారు. అందుకే అందరూ కలిసి ఏఐ వినియోగంపై సమగ్ర దృక్పథంతో ముందుకు రావాలి” అని మోదీ పేర్కొన్నారు. ఏఐను దుర్వినియోగం చేసే అవకాశాలను అరికట్టేందుకు సంస్థలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ బాక్స్ విధానానికి బదులుగా గ్లాస్ బాక్స్ విధానం అవసరమని ప్రధాని అభిప్రాయపడ్డారు. భద్రతా ప్రమాణాలు ధృవీకరించగలిగే విధంగా పారదర్శక వ్యవస్థ ఉండాలని, జవాబుదారీతనం స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాపారాల్లోనూ నైతిక ప్రవర్తనకు ప్రాధాన్యత కల్పించే విధంగా ఏఐ అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు.

# హిందూపురంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

- లేపాక్షి మండలంలో రెండు బీటీ రహదారులకు భూమిపూజ
- హంద్రీనీవా జలాలకు ప్రత్యేక పూజలు, జలహారతి
- గ్రామీణ రవాణా, సాగునీటి బలోపేతంపై దృష్టి



హిందూపురం, 19 ఫిబ్రవరి : మనగళం: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గురువారం లేపాక్షి మండలంలో పర్యటించిన ఆయన, రెండు కీలకమైన బీటీ రహదారుల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.

మానేపల్లి నుంచి గౌరిగానిపల్లి వరకు సుమారు రెండు కోట్లు అరవై లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణానికి ఆయన శుభారంభం చేశారు. ఈ రహదారి పూర్తయితే గ్రామస్తులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని తెలిపారు. అనంతరం పులమతి చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలహారతి ఇచ్చారు. ఇదే పర్యటనలో భాగంగా కొత్తపల్లి నుంచి నాగేపల్లి వరకు నిర్మించనున్న మరో రహదారికి కూడా భూమిపూజ చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారి మౌలిక వసతులు కీలకమని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లాలో రవాణా, సాగునీటి రంగాలను బలోపేతం చేస్తూ సమగ్ర అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పష్టం చేశారు.

# జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర విమర్శలు



విజయవాడ, 19 ఫిబ్రవరి: మనగళం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో స్పందించారు. బడ్జెట్, విమాన ప్రయాణాలు, ప్రభుత్వ విధానాలపై జగన్ చేసిన వ్యాఖ్యలు అసత్యాలతో నిండినవని ఆయన ఆరోపించారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్‌మోహన్ రెడ్డేనని ఘాటుగా విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమేనని అచ్చెన్నాయుడు ఆరోపించారు. అంకెల గారడీతో ప్రజలను తప్పుదోవ పట్టించిన వారే ఇప్పుడు తప్పుడు లెక్కలంటూ ఆరోపణలు చేయడం విచిత్రమన్నారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికి వినియోగమవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ తాడేపల్లి నివాసానికే పరిమితమయ్యారని, ప్రజా ధన వినియోగంపై అనేక ప్రశ్నలు మిగిల్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల కోసం ప్రయత్నాలు చేస్తుంటే దానిని జల్సాలుగా అభివర్ణించడం సరైంది కాదన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదం అంశంపై సమాధానం చెప్పలేక కొత్త వివాదాలు సృష్టిస్తున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. అసెంబ్లీలో చర్చించేందుకు ధైర్యం లేక మీడియా సమావేశాల ద్వారా ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, వాస్తవాలను అంగీకరించాలని ఆయన సూచించారు.

# రాష్ట్ర బడ్జెట్‌పై జగన్ ఘాటు విమర్శలు




తాడేపల్లి, 19 ఫిబ్రవరి : మనగళం: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజల బడ్జెట్ కాదని, తప్పుడు లెక్కలతో నిండిన మోసపూరిత పత్రం అని ఆయన అభివర్ణించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ ఆర్థిక విధానాలను ఎండగట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవని జగన్ ఆరోపించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం లక్షల కోట్లుగా వస్తుందని చెప్పినా వాస్తవ వసూళ్లు చాలా తక్కువగా ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ఆదాయ వృద్ధి శాతం కూడా నిరాశాజనకంగా ఉందని, దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ వెనుకబడిందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత వల్లే రాష్ట్ర ఆదాయం కొంతమందికి లాభపడుతోందని, పారదర్శకత లోపిస్తోందని అన్నారు. మహిళలకు నెలకు వెయ్యి ఐదు వందలు, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు నిధులు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. అప్పుల వివరాలు బడ్జెట్‌లో స్పష్టంగా చూపించలేదని కూడా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేశారు. ప్రజల డబ్బుతో విమానాల్లో తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పారదర్శకమైన, నిజాయితీగల బడ్జెట్ అవసరమని జగన్ స్పష్టం చేశారు.

శుక్రవారం
20 - 02 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న ఆలయద్వారాలు మూసివేత




మనగళం శ్రీశైలం : చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన ఉదయం గం. 6.00ల నుండి రాత్రి గం. 7.30 ల వరకు ఆలయ ద్వారాలు మూసివేయబడతాయి. ఈ కారణంగా ఆలయము లోని అన్నీ ఆర్జిత సేవలు, పరోక్ష సేవలు, శ్రీ స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం టికెట్లు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి. అదే విధశీగానే సాక్షి గణపతి, హాటకేశ్వరం ఫాలధార - పంచధార ,శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసివేయడం జరుగుతుంది. దేవస్థాన దత్తత దేవాలయాలలో కూడా యిదేవిధంగా ఆలయద్వారాలు మూసివేయ బడుతాయి. 3వ తేదీ ఉదయం గం. 3.00లకు ఆలయద్వారాలు తెరచి మంగవా యిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాత: కాలపూజలు, మహామంగళహారతులు జరిపించబడుతాయి. మహామంగళ హారతులు సమయం నుంచే అనగా గం. 4. 30ల నుంచి గం. 5.30 గంటల వరకు మాత్రమే భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనం, అమ్మవారి దర్శనం కల్పించబడుతుంది. అనంతరం ఉదయం గం. 6.00లకు శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయద్వారాలను మూసివేయ బడుతాయి. తిరిగి రాత్రి గం. 7.30లకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయశుద్ధి, మంగళ వాయిద్యాలు, సుసాంధ్యం, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి రాత్రి గం. 9.00లకు శ్రీ స్వామిఅమ్మవార్ల మహామంగళ హారతులు జరిపించబడుతాయి. మహామంగళహారతుల సమయం నుంచే అనగా రాత్రి గం. 9.00ల నుండి రాత్రి గం. 10.30ల వరకు భక్తులందరికీ శ్రీ స్వామివారి అలంకార దర్శనం, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించబడుతాయి. గ్రహణం కారణంగా మార్చి 3వ



తేదీన అన్నప్రసాదవితరణ కూడా నిలుపుదల చేయబడింది.

# అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం



మనగళం శ్రీశైలం : శ్రీ యన్.యం. సాగర్, బళ్ళారి, కర్ణాటక వారు ఈ రోజు ( 19.02.2026) అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి మరియు పర్యవేక్షకులకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# సాంస్కృతిక కార్యక్రమాలు







మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (19.02.2026) శ్రీ భ్రమరాంబామల్లికార్జునస్వామి భజనబృందం, యమ్మిగనూరు, కర్నూలు జిల్లా వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శివ శివ శంకరా, ఈశ్వరా పరమేశ్వరా, శివ శివ అనవే, శ్రీశైలభ్రమరాంబికా, నమో పార్వతీ పరమేశ్వరా, నమశ్శివాయ, శ్రీశైలం శివమయం మొదలైన పలు భక్తిగీతాలను, అష్టకాలను మొదలైనవాటిని జమ్మన్నస్వామి, శీనప్ప, యల్లప్ప, శ్రీశైలంస్వామి, కృష్ణమూర్తి తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి తాళం సహకారాన్ని మహాలింగప్ప, రఘు, తబల సహకారాన్ని మద్దిలేటి, రిథమ్ ప్యాడ్ సహకారాన్ని తులసీ అందించనున్నారు. కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి







మన గళం కోడుమూరు: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి రామచంద్రుడు, ఉపవిద్యాధికారి శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ , జి.వి.ఆర్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతులు, బోధన విధానం మరియు విద్యార్థుల అభ్యాస స్థితిని పరిశీలించారు. విద్యార్థులు విద్యలో మాత్రమే కాకుండా క్రీడారంగంలో కూడా ప్రతిభ కనబరచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. ఉపవిద్యాధికారి శ్రీధర్ బాబు, జే.రామచంద్రుడు మండల విద్యా అధికారి ఈ సందర్భంగా పాఠశాలల హెడ్మాస్టర్ రామచంద్రుడు ఏపీ మోడల్ స్కూల్ ఆశాజ్యోతి తో పాటు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, పాఠశాలల సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. పదవ తరగతి విద్యార్థులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రత్యేక స్టడీ అవర్స్ మరియు రివిజన్ తరగతులు నిర్వహించాలి. పాఠశాలలో శుభ్రత, మౌలిక వసతులను మెరుగుపరచాలి. క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించి విద్యార్థుల శారీరక దారుఢ్యాన్ని పెంచాలి.పీఎం శ్రీ కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను సమయానికి సక్రమంగా నిర్వహించాలి. ప్రతి విద్యార్థి ప్రగతిని నిరంతరం పరిశీలించి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు. సూచించిన అంశాలను గమనించి, పాఠశాల అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

# బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలమహాక్షేత్రంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

మనగళం శ్రీశైలం : మహాశివరాత్రి - 2026 బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలమహాక్షేత్రంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించిన కార్మికులకు డబ్బులు చెల్లించియుండలేదనే విషయమై తేది 19.02.2026న పలు పత్రికలలో వార్తా ప్రచురించబడింది. ఇందు విషయమై వివరించునది ఏమనగా, రాష్ట్రదేవదాయధర్మదాయశాఖ పరిధిలోని ఏడు (7) ప్రముఖ దేవాలయాలలో పారిశుద్ధ్యం, హౌస్కిపింగ్, ఎలక్ట్రికల్ అప్లియెనెన్స్, ప్లంబింగ్, వాషింగ్ మొదలైన పనులకు దేవదాయశాఖవారు సెంట్రలైజుడు ఇ - టెండర్లను పిలువడం జరిగింది. తదనుగుణంగా శ్రీశైలదేవస్థానంలో పారిశుద్ధ్య, హౌస్ కీపింగు పనులకు సంబంధించి పద్మావతి హాస్పిటాలిటీ అండ్ ఫెసిలిటిస్ మేనేజ్మెంట్ సర్వీసెస్, తిరుపతి వారి టెండరును శ్రీయుత కమిషనర్, దేవదాయశాఖ వారు ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు. తదుపరి సెంట్రలైజుడు టెండరు విధానం అనుసరించి దేవస్థానం యందు నిర్వహించు ఆయా వార్షిక ఉత్సవాలలో కూడా పద్మావతి హాస్పిటాలిటీ అండ్ ఫెసిలిటిస్ మేనేజ్మెంట్ సర్వీసెస్, తిరుపతి వారి ద్వారానే పారిశుద్ధ్య కార్మికులను సమకూర్చుకోవలసినదిగా కూడా కమిషనరు, దేవదాయశాఖ వారు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. సదరు విషయమై శ్రీశైల దేవస్థానం గౌరవ ధర్మకర్తల మండలి వారి తీర్మానం అనుసరించి మహాశివరాత్రి - 2026 బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనుల నిర్వహణకు గాను పద్మావతి హాస్పిటాలిటీ అండ్ ఫెసిలిటిస్ మేనేజ్మెంట్ సర్వీసెస్, తిరుపతి వారి ద్వారా ఈ క్రింది విధంగా పారిశుద్ధ్య కార్మికులను సమకూర్చుకోవడం జరిగింది.

08.02.2026 నుశీడి 11.02.2026 వరకు : 12.02.2026 నుశీడి 18.02.2026 వరకు 4 రోజులు , 400 మంది ,7 రోజులు ,1000 మంది

తదుపరి సదరు పారిశుద్ధ్యం పనులకు సంబంధించిన బిల్లులను ఏజెన్సీ వారు దేవస్థానమునకు సమర్పించవలసివుంటుంది. తదనుగుణంగా దేవస్థానం ఏజెన్సీ వారికి టెండరు నిబంధనల మేరకు బిల్లు చెల్లింపు చేయడం జరుగుతుంది. కాగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో చివరిరోజున అనగా తేది 18.02.2026న పరిపాలనా కార్యాలయం వద్ద రాత్రి వేళలో పద్మావతి హాస్పిటాలిటీ అండ్ ఫెసిలీటిస్ మేనేజ్మెంట్ సర్వీసెస్, తిరుపతి వారు సమకూర్చిన పారిశుద్ధ్య పనివారిలో కొందరు తమకు డబ్బులు చెల్లించలేదని నిరసన తెలియజేసివున్నారు. పారిశుద్ధ్య పనుల ఏజెన్సీ నిర్వాహకులైన పద్మావతి హాస్పిటాలిటీ అండ్ ఫెసిలీటిస్ మేనేజ్ మెంట్ సర్వీసెస్, తిరుపతి వారు సంబంధించిన బిల్లులను దేవస్థానమునకు సమర్పించిన అనంతరం, దేవస్థానం టెండరు నిబంధనలకు అనుసరించి బిల్లులు ఆమోదించవలసివుంటుంది.




ఆమోదించబడిన బిల్లులను ప్రీ- ఆడిట్ చేయడంలో భాగంగా స్టేట్ ఆడిట్ వారికి దేవస్థానం పంపవలసివుంటుంది. సదరు బిల్లులను స్టేట్ ఆడిట్ వారు ప్రీ ఆడిట్ చేసిన తదుపరి, దేవస్థానం ఏజెన్సీ వారికి మొత్తము బిల్లు రుసుము చెల్లించుటకు వీలు పడుతుంది. కావున ఈ చెల్లింపు విధానమును సంబంధిత ఏజెన్సీ వారు పారిశుద్ధ్య కార్మికులకు తెలియజేయవలసివుంటుంది. పై విధానంలో తెలియజేసిన నియమ నిబంధనల మేరకు సంబంధిత బిల్లులను దేవస్థానం నుండి ఏజెన్సీ వారికి చెల్లింపు చేయవలసివున్నదని తెలియజేయడమైనది.

## అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మూడో విడత కుట్టు మిషన్ల పంపిణీ

మన గళం కోడుమూరు: అక్షిత చారిటబుల్ ట్రస్టు ద్వారా మూడో విడత కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు పురుషోత్తం రెడ్డి తెలిపారు. గురువారం కోడుమూరు మండలం కృష్ణాపురం గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగుల దస్తగిరి సహకారంతో అక్షిత చారిటబుల్ ట్రస్టు ద్వారా మూడో విడత లో భాగంగా మహిళలకు కుట్టు మిషన్లు రైతులకు తైవాన్ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. సబ్సిడీ ద్వారా కుట్టు మిషన్లు తైవాన్ స్ప్రేయర్లు పంపిణీ చేయడం పట్ల మహిళలు రైతులు విష్ణువర్ధన్ రెడ్డి కి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శంకర్ రెడ్డి, కృష్ణాపురం గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## నేటి బంగారం ధరలు



హైదరాబాద్ ఫిబ్రవరి 19 మన గళం : హైదరాబాద్ నగరంలోని బంగారం, వెండి మార్కెట్లో నేడు ధరలు గణనీయంగా పెరిగాయి. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, విదేశీ మారక మార్పులు, పెట్టుబడి ధోరణుల ప్రభావంతో పసిడి ధరలు కొత్త గరిష్ఠ స్థాయులను నమోదు చేస్తున్నాయి. గురువారం నాటి వ్యాపారంలో ధరలు ఒక్కసారిగా ఎగసిపడటంతో కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ. 2,290 పెరిగి ప్రస్తుతం రూ. 1,56,490 వద్ద కొనసాగుతోంది. అలాగే ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 2,100 మేర పెరిగి 10 గ్రాములకు రూ. 1,43,450 కు చేరింది. ఇటీవల కొద్ది రోజులుగా కొనసాగుతున్న పెరుగుదల ధోరణి నేడు మరింత స్పష్టంగా కనిపించింది. ఇక వెండి ధర కూడా భారీగా పెరిగింది. కిలో వెండిపై రూ. 10,000 పెరుగుదల నమోదై ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 2,70,000 వద్ద ఉంది. బంగారం ధరల పెరుగుదలతో పాటు వెండి కూడా అదే దిశగా కదులుతుండటంతో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఇవే ధరలు అమలులో ఉన్నట్లు వ్యాపార వర్గాలు వెల్లడించాయి. ధరలు మరింత పెరిగే అవకాశముందనే అంచనాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కొనుగోలుదారులు తగిన సమయాన్ని పరిశీలిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారు.

## గుండ్రేవుల సమస్యపై అసెంబ్లీలో ప్రస్తావించిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

మన గళం కోడుమూరు: కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కర్నూలు,కోడుమూరు నియోజకవర్గ రైతుల సమస్య అయినటువంటి గుండ్రవుల ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రస్తావించడం గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తి చేస్తే కర్నూలు కోడుమూరు నియోజకవర్గాల తాగు, సాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది అని చెప్పి రాష్ట్రప్రభుత్వం దృష్టికు తీసుకుపోయినటువంటి ఎమ్మెల్యేకు అఖిలభారత యువజన సమాఖ్య తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నాము. కోడుమూరు మండల ప్రజల సాగు మరియు త్రాగునీటి అవసరాల కోసం జిడిపి నుంచి నీటిని తీసుకువచ్చే విధంగా నిధులు విడుదల చేయించాలని, త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించి మండల ప్రజలకు తాగునీటి అవసరాలు శాశ్వతంగా తీర్చడానికి నిధులు విడుదల చేయించాలని,అప్పుడే కోడుమూరు నియోజవర్గం తాగునీటి అవసరాలు తీరుతాయని ఏఐవైఎఫ్ గా విజ్ఞప్తి చేస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు



## భారత సముద్ర గర్భాన్ని టార్గెట్ చేసిన గూగుల్..

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19 మన గళం : ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధస్సు రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రముఖ సాంకేతిక సంస్థ గూగుల్ భారత్‌ను కేంద్రంగా చేసుకుని విస్తృత మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రణాళికను ప్రకటించింది. సముద్ర గర్భంలో అధిక సామర్థ్యం గల సమాచార ప్రసార కేబుళ్లు ఏర్పాటు చేసి భారత్‌ను అమెరికా సహా పలు దేశాలతో నేరుగా అనుసంధానించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది. సంస్థ ప్రధాన అధికారి సుందర్ పిచాయ్ న్యూఢిల్లీలో జరిగిన కృత్రిమ మేధస్సు శిఖరాగ్ర సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుసుకుని సాంకేతిక సహకారం, భవిష్యత్ అభివృద్ధి దిశపై చర్చించారు. ఈ ప్రణాళికలో భాగంగా మూడు ప్రధాన సముద్ర గర్భ మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా భారత్‌ను సింగపూర్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాలతో అనుసంధానించనున్నారు. అదేవిధంగా అమెరికా, భారత్ మరియు దక్షిణ అర్ధగోళ ప్రాంతాలను కలుపుతూ నాలుగు ఆప్టికల్ తంతు మార్గాలు నిర్మించనున్నారు. విశాఖపట్నం నుంచి దక్షిణాఫ్రికా, సింగపూర్ దేశాలకు నేరుగా సమాచార తంతువులు ఏర్పాటు చేయడం ద్వారా తూర్పు తీర నగరాన్ని అంతర్జాతీయ సముద్ర గర్భ ద్వారంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు ముంబై, చెన్నై ప్రాంతాల్లోనే ప్రధాన కేబుల్ దిగుబడులు ఉండగా, విశాఖపట్నం చేరికతో భౌగోళిక విస్తరణతో పాటు సమాచార భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పశ్చిమ తీరంలో ముంబై నుంచి పశ్చిమ ఆస్ట్రేలియా వరకు కొత్త మార్గం ఏర్పాటు చేయడం ద్వారా ప్రస్తుత వ్యవస్థకు మరింత బలం చేకూరనుంది.

అధిక సామర్థ్యం గల సముద్ర గర్భ కేబుళ్లు ఏర్పడటంతో వేగవంతమైన, తక్కువ వ్యయంతో కూడిన అంతర్జాల సేవలు విస్తరించనున్నాయి. దీని ద్వారా ఉత్పాదకత, వాణిజ్యం, ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని సంస్థ వెల్లడించింది. ఈ ప్రాజెక్టులతో పాటు ప్రజా సేవల మెరుగుదల కోసం సుమారు ముప్పై మిలియన్ అమెరికా డాలర్లు, శాస్త్రీయ పరిశోధనలకు మరో ముప్పై మిలియన్ అమెరికా డాలర్లు వెచ్చించనున్నట్లు సంస్థ తెలిపింది. అలాగే కృత్రిమ మేధస్సు రంగంలో స్థానిక నమూనాల అభివృద్ధి కోసం గూగుల్‌కు చెందిన పరిశోధనా విభాగం భారత ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాన్ని ప్రారంభించనుంది.

## రెండేళ్లయిన గూడూరు నగరభివృద్ధిని విస్మరించిన కూటమి ప్రభుత్వం సిపిఎం

మన గళం కోడుమూరు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా గూడూరు నగర అభివృద్ధి కి ఏమి చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ నారాయణ విమర్శించారు గూడూరులో పాత్రికేయుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి,నారాయణమాట్లాడుతూ




గత ప్రభుత్వం గూడూరు నగర పంచాయతీ ని అభివృద్ధి చెయ్యకపోవడంతో గూడూరు ప్రజలు ఓట్లు వేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా గూడూరు నగర పంచాయతీ అభివృద్ధికి చేసింది ఏమి లేదని, పన్నుల వసూలు మాత్రం ప్రజల దగ్గర ముక్కు పిండి వసూలు చేస్తున్నారు తప్ప గూడూరు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్నారని, గూడూరు పట్టణంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నదని, ఇప్పటికే కొన్ని వార్డులలో వారం రోజులైనా కూడా కొళాయిలకు నీళ్లు రావడంలేదని, వేసవికాలం వస్తున్నదని ఈ తాగునీటి సమస్య ఇంకా తీవ్రతరం అవుతుందని, గూడూరు పట్టణానికి నాలుగు దిక్కులుగా నాలుగు స్తంభాలు ఉన్నట్లు నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయని గత ప్రభుత్వం 54 కోట్లతో ప్రారంభించి ట్యాంకుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని, కూటమి ప్రభుత్వం పాలకులు కనీసం ఆ ట్యాంకుల గురించి మాట్లాడడం లేదని, ట్యాంకుల నిర్మాణం పూర్తయితే పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని , అదేవిధంగా మునగాల రోడ్డులో ఉన్న డంపు యార్డ్ వల్ల వచ్చే దుర్వాసనతో ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురవుతున్నారని, ఆ డంపు యార్డ్ ను ఊరికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటుచేసి ప్రజలను అనారోగ్యాలకు గురికాకుండా కాపాడాలని సిపిఎం పార్టీగా అనేక దఫాలుగా పాలకులకు అధికారులకు విన్నవించుకున్న పెడచెవిన పెడుతున్నారని, ఈ ప్రాంతంలో ఉండే ఇసుకను తవ్వుకుని కాంట్రాక్టర్ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నాడని ఆ ఇసుక లారీల వల్ల గూడూరు పట్టణంలో ట్రాఫిక్ జామ్ ఎక్కువైందని, ఆ ఇసుక కాంట్రాక్టర్ నుండి గూడూరు అభివృద్ధి కొరకు నిధులు రాబట్టుకోనీ అభివృద్ధి చేయాలని, గూడూరు పట్టణంలో పేద రైతులు వ్యవసాయ కూలీల అధిక సంఖ్యలో ఉన్నారని నగర పంచాయతీ చేశాక గూడూరు పట్టణానికి ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడంతో గూడూరు పట్టణంలో ఉన్న పేద ప్రజలకు వేసవి కాలంలో ఉపాధి లేకుండా పోయిందని, వేసవిలో ఉపాధి లేక వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందని, వలసల నివారణకి గూడూరు పట్టణంలో ఏవైనా పరిశ్రమలు ఉన్నాయా అంటే ఒక్క పరిశ్రమ లేదని,గూడూరు పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్ లేదని ఉన్న ఒక్క ప్రాథమిక వైద్యశాల కేవలం జ్వరాలకు మాత్రమే ఉన్నదని ఆ వైద్యశాలను 50 పడకులకు అభివృద్ధి చేయాలని, గూడూరు పట్టణాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని, ఆ విధంగా గూడూరు అభివృద్ధి గురించి కూటమి ప్రభుత్వం ఆలోచించడం లేదని, ఓట్లు వేయించుకొని గూడూరు ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మరియు అధికారులు గూడూరు పట్టణ అభివృద్ధికి కృషి చేయకపోతే సిపిఎం పార్టీగా క్షేత్రస్థాయిలో ప్రజలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు అదేవిధంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్ మాట్లాడుతూ గూడూరు ప్రజలంటే గత ప్రభుత్వం ప్రస్తుత కూటమి ప్రభుత్వాలకు ఎందుకు అంత వివక్షతో అర్థం కావడం లేదని, గూడూరు ప్రజలు మనుషులు కారా అని,వారు ఓట్లు వేయలేదా అని, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ తప్పులను చూపిస్తూ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరు ను అభివృద్ధి చేస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని నేడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న గూడూరు అభివృద్ధి గురించి కూటమి ప్రభుత్వ పాలకులు నోరు మెదపడం లేదని, గూడూరు పట్టణ ప్రజలకు తాగడానికి గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వలేకపోతున్నారని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పాలకులు అధికారులు గూడూరు పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించి గూడూరు పట్టణ అభివృద్ధికి కృషి చేయకపోతే సిపిఎం పార్టీగా గడపగడపకు తిరిగి ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు దానమన్న, రామాంజనేయులు, రంగన్న తదితరులు పాల్గొన్నారు

## కోడుమూరు పురవీధుల గుండా వైభవంగా జరిగిన చత్రపతి శివాజీ శోభాయాత్ర

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో రాముల వారి దేవాలయం నుండి అంపయ్య సర్కిల్ వరకు చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ శోభాయాత్ర విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరిపారు ఈ సందర్భంగా వారందరూ చత్రపతి శివాజీని స్మరించుకున్నారు అలాగే చత్రపతి శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు జరిగే చత్రపతి శివాజీ జయంతిని శివ జయంతి అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ పండుగ అని కూడా పిలుస్తారు, ఇది భారతదేశంలోని మహారాష్ట్రలో ఒక పండుగ మరియు ప్రభుత్వ సెలవుదినం. మరాఠాల మొదటి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 19న ఈ పండుగను జరుపుకుంటారు ఛత్రపతి శివాజీ మహారాజ్ (1630–1680) మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, పశ్చిమ భారతదేశంలో హిందవీ స్వరాజ్యాన్ని నెలకొల్పిన వీరుడు. ఫిబ్రవరి 19, 1630న శివనేరి కోటలో జన్మించిన ఆయన, గెరిల్లా యుద్ధతంత్రంతో మొఘల్, బీజాపూర్ సుల్తానులను ఎదిరించి, 1674లో రాయగఢ్‌లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్నారు. స్త్రీల గౌరవం, మత సహనం, ధైర్యసాహసాలకు ఆయన నిలువెత్తు నిదర్శనం నిలిచారు అటువంటి వీరుని జయంతి ఉత్సవం జరుపుకోవడం మా అందరి అదృష్టమని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ హైందవ శక్తి బిజెపి కార్యకర్తలు మరియు స్థానిక హిందూ బంధువులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని శోభాయాత్రని జయప్రదం చేశారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## చైతన్యం, సేవాభావం, ప్రపంచ ఐక్యతకు పిలుపు

ప్రపంచం మార్పుల మలుపులో నిలిచిన ఈ కాలంలో ఆలోచనల శక్తి మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది. సమాజ సమస్యలను కేవలం గమనించడం కాదు, వాటిపై లోతుగా ఆలోచించి పరిష్కార దిశగా కదలాలని గుర్తు చేసే సందర్భమే ప్రపంచ ఆలోచనా దినం. యువతలో చైతన్యం, సేవాభావం, ప్రపంచ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ రోజు గుర్తింపు పొందింది. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలంటే ఆలోచనతో కూడిన చర్య అవసరమని ఇది స్పష్టం చేస్తుంది. ఆలోచన ప్రతి మార్పుకు మూలం. ఒక సమస్యను గుర్తించడం, దాని మూలాలను విశ్లేషించడం, పరిష్కార మార్గాలను రూపొందించడం ఇవే సమాజ పురోగతికి దారి తీస్తాయి. పర్యావరణ సంక్షోభం, పేదరికం, నిరుద్యోగం, విద్యా అసమానతలు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలు ప్రపంచవ్యాప్తంగా చర్చకు వస్తున్నాయి. కానీ చర్చతోనే సరిపోదు. యువత చైతన్యంతో ముందుకు వచ్చి కార్యాచరణలో పాల్గొంటేనే స్థిరమైన మార్పు సాధ్యమవుతుంది. ప్రపంచ ఆలోచనా దినం యువతకు ఒక కీలక సందేశాన్ని అందిస్తుంది. విమర్శించడం సులభం; కానీ పరిష్కారాలను ఆలోచించడం సవాలు. సమాజానికి ఉపయోగపడే ఆలోచనలను కార్యరూపం దాల్చే దిశగా ప్రయత్నించాలి. సేవాభావంతో పనిచేయాలి. చిన్న చర్యలు కూడా పెద్ద ప్రభావం చూపగలవు. ఒక గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం, ఒక పాఠశాలలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడం, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం ఇవన్నీ ఆలోచన నుంచి కార్యాచరణకు మార్గాలు.

ప్రపంచ ఐక్యత ఈ దినం ప్రధాన సందేశం. దేశాలు, సంస్కృతులు, మతాలు వేర్వేరు అయినప్పటికీ మానవత్వం ఒకటే అన్న భావన బలపడాలి. పరస్పర గౌరవం, సహకారం, శాంతి భావం లేకుండా అభివృద్ధి అసంపూర్ణం. యువతలో ఈ విలువలు బలపడితే భవిష్యత్ ప్రపంచం మరింత సమన్వయంతో ముందుకు సాగుతుంది.

సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన ఈ కాలంలో సమాచారానికి కొదవలేదు. అయితే సమాచారాన్ని అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం అత్యంత ముఖ్యం. విమర్శనాత్మక ఆలోచన లేకుండా సమాచారం మాయాజాలంగా మారవచ్చు. అందుకే యువతలో విశ్లేషణాత్మక దృక్పథం, పరిశీలనా శక్తి పెంపొందించాల్సిన అవసరం ఉంది. విద్యాసంస్థలు ఈ దిశగా కీలక పాత్ర పోషించాలి. ప్రపంచ ఆలోచనా దినం ఒక స్ఫూర్తిదాయక సందర్భం. ఆలోచనతో మొదలైన మార్పు చర్యతో పూర్తవుతుంది. సమాజ సమస్యలపై స్పందించే యువతే భవిష్యత్తు నాయకులు. చైతన్యం, సేవాభావం, ఐక్యత కలిసినప్పుడే శాంతియుత, సమాన ప్రపంచ నిర్మాణం సాధ్యమవుతుంది. మొత్తంగా ఈ దినం మనకు ఒక స్పష్టమైన పిలుపు ఇస్తుంది ఆలోచించాలి, స్పందించాలి, చర్య తీసుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితం కాకుండా సమాజ ప్రయోజనాలను ముందుకు పెట్టాలి. యువతలో సృజనాత్మక ఆలోచన, బాధ్యతాయుత ధోరణి పెరిగితేనే ప్రపంచం మంచి దిశగా సాగుతుంది. ప్రపంచ ఆలోచనా దినం ఆ మార్గాన్ని చూపించే ఒక ప్రేరణాత్మక సందర్భం. ప్రపంచ ఆలోచనా దినం యువతకు ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తుంది. కేవలం విమర్శించడం కాకుండా, సృజనాత్మక పరిష్కారాలను ఆలోచించాలి. సేవాభావంతో పనిచేయాలి. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలి. చిన్న చిన్న చర్యలు కూడా పెద్ద మార్పులకు నాంది కావచ్చు. ఒక చెట్టు నాటడం, ఒక పిల్లవాడికి విద్య అందించడం, ఒక గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం ఇవే ఆలోచన నుంచి కార్యాచరణకు మార్గాలు.

ప్రపంచ ఐక్యత కూడా ఈ దినం ప్రధాన భావం. దేశాలు, మతాలు, సంస్కృతులు వేరైనా మానవత్వం ఒకటే అన్న సందేశాన్ని ఈ రోజు గుర్తు చేస్తుంది. పరస్పర గౌరవం, సహకారం, శాంతి భావం పెరిగితేనే ప్రపంచం స్థిరంగా అభివృద్ధి చెందుతుంది. యువతలో ఈ విలువలు బలపడితే భవిష్యత్తు మరింత శాంతియుతంగా ఉంటుంది. సాంకేతిక పరిజ్ఞానం విస్తరించిన ఈ కాలంలో సమాచారానికి హద్దుల్లేవు. అయితే సమాచారం మాత్రమే సరిపోదు; విమర్శనాత్మక ఆలోచన అవసరం. వాస్తవాలను పరిశీలించడం, వివిధ కోణాల్లో ఆలోచించడం, సమగ్ర దృక్పథం కలిగి ఉండడం ఇవే సమాజానికి అవసరమైన లక్షణాలు. ప్రపంచ ఆలోచనా దినం ఈ విలువలను పెంపొందించేందుకు ఒక అవకాశం. మొత్తంగా ప్రపంచ ఆలోచనా దినం యువతలో బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందించే సందర్భంగా నిలుస్తుంది. ఆలోచనతో ప్రారంభమైన మార్పు కార్యాచరణతో పూర్తవుతుంది. చైతన్యం, సేవాభావం, ఐక్యత కలిసినప్పుడే సమాజ సమస్యలకు స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతాయి. ప్రపంచం మంచి దిశగా సాగాలంటే ప్రతి మనిషి ఆలోచించి, చర్య తీసుకోవాలి అన్న సందేశమే ఈ దినం అందిస్తుంది.

# సైబర్ దాడులు ప్రపంచ భద్రతకు కొత్త సవాల్

- డిజిటల్ యుగంలో కనిపించని యుద్ధరంగం
- ప్రభుత్వాలు, ఆర్థిక వ్యవస్థలపై పెరుగుతున్న ముప్పు
- మౌలిక వసతులు లక్ష్యంగా మారుతున్న దాడులు
- అంతర్జాతీయ సమన్వయం లేకుంటే ప్రమాదం మరింత తీవ్రం



డెస్క్, ఫిబ్రవరి 19 మన గళం : ప్రపంచం డిజిటల్ యుగంలో వేగంగా ముందుకు సాగుతున్న వేళ సైబర్ దాడులు అంతర్జాతీయ భద్రతకు కొత్త సవాల్‌గా ఎదుగుతున్నాయి. సంప్రదాయ యుద్ధరంగాలు కళ్లకు కనిపిస్తాయి. కానీ సైబర్ యుద్ధం కనిపించదు. కంప్యూటర్ తెరల వెనుక జరుగుతున్న ఈ దాడులు ప్రభుత్వాల నుంచి ఆర్థిక సంస్థల వరకూ విస్తరిస్తున్నాయి. దేశాల మధ్య ఉద్రిక్తతలు ఇప్పుడు కేవలం సరిహద్దుల వద్దే కాదు, డిజిటల్ ప్రపంచంలోనూ వ్యక్తమవుతున్నాయి.

సైబర్ దాడులు కేవలం సమాచార దోపిడీకి మాత్రమే పరిమితం కావడం లేదు. బ్యాంకింగ్ వ్యవస్థలు, విద్యుత్ సరఫరా కేంద్రాలు, రవాణా నియంత్రణ వ్యవస్థలు, వైద్య సేవల డేటా కేంద్రాలు లక్ష్యాలుగా మారుతున్నాయి. ఒక పెద్ద సైబర్ దాడి ఆర్థిక వ్యవస్థను స్తంభింపజేయగలదు. ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయగలదు. జాతీయ భద్రతను సైతం ప్రశ్నార్థకంగా మార్చగలదు. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు సైబర్ భద్రతను బలోపేతం చేయడానికి చర్యలు చేపడుతున్నాయి. ప్రత్యేక సైబర్ రక్షణ దళాలు, డిజిటల్ పర్యవేక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ దాడుల పద్ధతులు కూడా క్లిష్టమవుతున్నాయి. కృత్రిమ మేధస్సు, సంక్లిష్ట గూఢచారి పద్ధతులు దాడులకు కొత్త రూపం ఇస్తున్నాయి. దీనితో సైబర్ భద్రత ఒక నిరంతర పోరాటంగా మారుతోంది.

అంతర్జాతీయ స్థాయిలో సమన్వయం అత్యంత కీలకం. సైబర్ దాడులు ఒక దేశానికి పరిమితం కావు. ఒక దేశంలో ప్రారంభమైన దాడి మరొక దేశాన్ని ప్రభావితం చేయగలదు. అందుకే సమాచారం పంచుకోవడం, సంయుక్త వ్యూహాలు రూపొందించడం, అంతర్జాతీయ నిబంధనలు రూపొందించడం అవసరం. లేకపోతే సైబర్ యుద్ధం మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. సైబర్ భద్రత కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు. వ్యక్తిగత స్థాయిలోనూ జాగ్రత్తలు అవసరం. డేటా భద్రత, సురక్షిత పాస్‌వర్డ్‌లు, అప్రమత్తత ఇవి వ్యక్తుల బాధ్యతగా మారుతున్నాయి. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారి తీస్తుంది. మొత్తంగా సైబర్ దాడులు ప్రపంచ భద్రతకు కొత్త సవాల్‌గా ఎదుగుతున్నాయి. కనిపించని యుద్ధరంగంలో దేశాలు సన్నద్ధమవుతున్నాయి. డిజిటల్ మౌలిక వసతులను రక్షించడం భవిష్యత్తు భద్రతకు కీలకం. సమన్వయం, సాంకేతిక సామర్థ్యం, అప్రమత్తత కలిసినప్పుడే ఈ ముప్పును ఎదుర్కొనగలం. ప్రపంచ భద్రత ఇప్పుడు డిజిటల్ రక్షణపై ఆధారపడుతోంది.

# సమానత్వం, న్యాయం, గౌరవానికి ప్రపంచ పిలుపు

డెస్క్, ఫిబ్రవరి 19 మన గళం : ప్రపంచ అభివృద్ధి గురించి మాట్లాడుతున్న ఈ కాలంలోనూ సమాజంలో అసమానతలు కొనసాగుతున్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడిన వర్గాలు ఇంకా అవకాశాల కోసం ఎదురుచూస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ప్రతి మనిషికి సమాన హక్కులు, సమాన అవకాశాలు, గౌరవప్రద జీవనం కలగాలని గుర్తు చేస్తూ జరుపుకునే రోజే ప్రపంచ సామాజిక న్యాయ దినం. ఇది కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు; సమానత్వం కోసం సమిష్టి కృషి చేయాలనే సంకల్ప దినం.

సామాజిక న్యాయం అనేది చట్టాల పరిమితిలో ఉండే భావన కాదు. అది జీవన విధానం. సమాజంలో జన్మించిన ప్రతి వ్యక్తి తన ప్రతిభను వికసింపజేసుకునే అవకాశం పొందాలి. పేదరికం, నిరుద్యోగం, విద్యా లోపం వంటి సమస్యలు వ్యక్తిగత స్థాయిలో మాత్రమే కాదు, దేశ అభివృద్ధిని కూడా ప్రభావితం చేస్తాయి. అందుకే పేదరిక నిర్మూలన సామాజిక న్యాయానికి తొలి అడుగు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సహాయం వంటి చర్యలు అవసరం. ఉపాధి హక్కు ప్రతి మనిషికి గౌరవప్రద జీవనానికి పునాది. పని చేసే అవకాశం లేకుండా సమానత్వం సాధ్యం కాదు. ఉపాధి కల్పన ద్వారా మాత్రమే కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయి. విద్యా అవకాశాలు సమానంగా అందితేనే తదుపరి తరం శక్తివంతంగా ఎదుగుతుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. సమాన విద్య, సమాన వనరులు అందరికీ అందుబాటులో ఉండాలి.

మానవ గౌరవం సామాజిక న్యాయానికి కేంద్రబిందువు. కులం, మతం, లింగం, వర్గం ఆధారంగా వివక్ష కొనసాగితే సమాజం శాంతిని కోల్పోతుంది. మహిళలపై హింస, బాల కార్మికత్వం, సామాజిక దూరం ఇవి న్యాయం సాధనకు అడ్డంకులు. మహిళా సాధికారత, బాలల రక్షణ, వృద్ధుల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. సమాజం ప్రతి వ్యక్తిని గౌరవంతో చూడాలి.

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా అందరికీ సమానంగా చేరడం లేదు. డిజిటల్ వనరులు కొందరికి మాత్రమే పరిమితమైతే అసమానతలు మరింత పెరుగుతాయి. సాంకేతిక విద్య, డిజిటల్ సదుపాయాలు గ్రామాల వరకూ విస్తరించాలి. సమాన అవకాశాలు లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదు. ప్రపంచ సామాజిక న్యాయ దినం మనకు ఒక స్పష్టమైన బాధ్యతను గుర్తు చేస్తుంది. ప్రభుత్వాలు విధానాల ద్వారా సమానత్వాన్ని బలోపేతం చేయాలి. చట్టాలు కఠినంగా అమలవాలి. సమాజంలో అవగాహన పెరగాలి. ప్రతి వ్యక్తి వివక్షను నిరాకరించే ధోరణి అలవరచుకోవాలి. కుటుంబాల నుంచి విద్యాసంస్థల వరకు సమానత్వ విలువలను బోధించాలి. సామాజిక న్యాయం ఒక రోజు సాధించలేని లక్ష్యం. అది నిరంతర ప్రక్రియ. చిన్న చిన్న చర్యలతో పెద్ద మార్పులు సాధ్యమవుతాయి. పరస్పర గౌరవం, సహకారం, నైతికత ఇవే సమాన సమాజ నిర్మాణానికి పునాది. ప్రపంచ సామాజిక న్యాయ దినం మనకు ఒక సందేశం ఇస్తుంది. ప్రతి మనిషి గౌరవంతో జీవించే హక్కు కలవాడు. ఆ హక్కును కాపాడే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం

# ఎయిర్‌టెల్ వినియోగదారులకు షాక్..




న్యూఢిల్లీ ఫిబ్రవరి 19,మన గళం : దేశంలోని ప్రముఖ దూరవాణి సేవల సంస్థ ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు ప్రకటించిన ప్రముఖ కృత్రిమ మేధస్సు ఆధారిత శోధన వేదిక పర్‌ప్లెక్సిటీ ప్రో ఉచిత వార్షిక సభ్యత్వ ఆఫర్‌ను నిలిపివేసింది. గత సంవత్సరం జూలైలో కోట్లాది వినియోగదారులకు భారీ విలువ గల ఈ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన సంస్థ, ఇప్పుడు కొత్త వినియోగదారులకు ఈ సదుపాయాన్ని పూర్తిగా నిలిపివేసినట్లు ప్రకటించింది.

సుమారు పదిహేడు వేల రూపాయల విలువైన వార్షిక సభ్యత్వాన్ని ఉచితంగా అందిస్తామని గతంలో వెల్లడించిన సంస్థ, ఫిబ్రవరి 18, 2026 తర్వాత ఈ ఆఫర్‌ను ముగించింది. జనవరి 16 లోపు ఆఫర్‌ను వినియోగించుకున్న వారికి మాత్రమే ఈ సేవలు కొనసాగనున్నాయి.

పాత వినియోగదారులకు హెచ్చరిక : ఇప్పటికే సభ్యత్వాన్ని ప్రారంభించిన వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. సేవలను కొనసాగించేందుకు అనువర్తనం ద్వారా చెల్లింపు వివరాలు లేదా రుణ కార్డు సమాచారం కోరుతున్నట్లు తెలుస్తోంది. ఉచిత కాలపరిమితి ముగిసిన తర్వాత స్వయంచాలకంగా రుసుము వసూలు అయ్యే అవకాశం ఉండటంతో, అవసరం లేని వారు ముందుగానే సభ్యత్వాన్ని రద్దు చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

కొత్తగా సృజనాత్మక సేవల ఆఫర్ : పర్‌ప్లెక్సిటీతో భాగస్వామ్యం ముగియడంతో ఎయిర్‌టెల్ తన వినియోగదారుల కోసం అడోబ్ ఎక్స్‌ప్రెస్ ప్రీమియం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మార్కెట్‌లో సుమారు నాలుగు వేల రూపాయల విలువ కలిగిన ఈ ప్రణాళికను ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ మరియు బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు పన్నెండు నెలల పాటు ఉచితంగా పొందవచ్చు. సంస్థకు చెందిన ధన్యవాదాల అనువర్తనం ద్వారా ఈ సదుపాయాన్ని పొందవచ్చని వెల్లడించింది.

నిర్ణయం వెనుక కారణాలు : భారతదేశంలో కృత్రిమ మేధస్సు వినియోగం వేగంగా పెరుగుతున్నప్పటికీ, కోట్లాది వినియోగదారులకు అధిక వ్యయంతో కూడిన సభ్యత్వాలను ఉచితంగా అందించడం సంస్థపై ఆర్థిక భారం మోపుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. వ్యయ నియంత్రణ చర్యలలో భాగంగానే ఈ కీలక మార్పులు చేపట్టినట్లు సమాచారం.

# ఫాస్టాగ్‌లతో కొత్త స్కామ్..!




హైదరాబాద్ ఫిబ్రవరి 19 ,మన గళం : దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో, ఫాస్టాగ్ వార్షిక పాస్ సేవల పేరుతో ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నాయి. అనేక నకిలీ వెబ్‌సైట్‌లు అధికారిక ఫాస్టాగ్ సేవను అనుకరిస్తూ ప్రజల నుండి డబ్బు వసూలు చేస్తున్నట్లు గుర్తించబడింది. మోసగాళ్లు తమ వెబ్‌సైట్‌లను శోధన ఫలితాల్లో ఎక్కువగా కనిపించేలా సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్ మరియు ప్రకటనలను ఉపయోగిస్తున్నారు. "ఫాస్టాగ్ వార్షిక పాస్", "ఫాస్టాగ్ రీఛార్జ్" వంటి పదాల కోసం వెతికితే, ఈ నకిలీ సైట్లు అధికారిక సైట్‌ల మాదిరే కనిపిస్తాయి. ఫలితంగా యూజర్లు మోసంలో పడ్డారు. నకిలీ వెబ్‌సైట్‌లు అధికారిక ప్లాట్‌ఫామ్‌ల లాగా రూపొందించి వినియోగదారులను ఆన్‌లైన్ చెల్లింపులు చేయమని ప్రోత్సహిస్తాయి. కొన్ని సందర్భాల్లో ఞ= కోడ్ ద్వారా చెల్లించమని అడుగుతారు. చెల్లింపు తర్వాత వెబ్‌సైట్ లేదా ఫోన్ నంబర్ మూసివేయబడుతుంది, కాబట్టి వినియోగదారుకు ఎటువంటి సేవ అందదు. ఫాస్టాగ్ వార్షిక పాస్ సేవలను అధికారిక చీనూ× వెబ్‌సైట్, హైవే యాత్ర యాప్ లేదా ప్రభుత్వ బ్యాంకుల వెబ్‌సైట్/యాప్ ద్వారా మాత్రమే పొందడం అవసరం. లింక్‌పై క్లిక్ చేసే ముందు ఖ=ా జాగ్రత్తగా తనిఖీ చేయాలి. తెలియని వెబ్‌సైట్‌లు లేదా ఞ= కోడ్‌ల ద్వారా చెల్లింపులు చేయకూడదు. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌కు నివేదించాలి. ప్రభుత్వం తెలిపినట్లుగా, జాగ్రత్త మరియు అవగాహన మోసాల నుండి రక్షణకు అత్యంత ముఖ్యమైన మార్గం.

# మీకు క్రెడిట్ కార్డ్ ఉందా? అయితే వీటి గురించి తప్పక తెలుసుకోండి

హైదరాబాద్ ఫిబ్రవరి 19,మన గళం : క్రెడిట్ కార్డులు ఇప్పుడు అందరికీ అందుబాటులో ఉన్నా, వాటిపై సరైన అవగాహన లేకపోతే అప్పుల్లో చిక్కుకునే ప్రమాదం ఉంది. ఘ్రా=, వార్షిక ఫీజు, క్రెడిట్ లిమిట్, మినిమమ్ డ్యూ, బిల్లింగ్ సైకిల్, గ్రేస్ పీరియడ్ వంటి కీలక నిబంధనలను అర్థం చేసుకోవడం ద్వారా కార్డును సురక్షితంగా ఉపయోగించవచ్చు. ఒకప్పుడు సంపన్నులకు మాత్రమే పరిమితమైన క్రెడిట్ కార్డులు నేడు సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చాయి. బ్యాంకులు విస్తృతంగా కార్డులు జారీ చేస్తుండటంతో వినియోగం పెరిగింది. సరైన అవగాహన లేకుండా వాడుతున్న వినియోగదారులు అనుకోకుండా అప్పుల ఊబిలో పడుతున్నారని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. బిల్లును గడువు తేదీకి ముందే పూర్తిగా చెల్లించకపోతే మిగిలిన మొత్తంపై పడే వార్షిక వడ్డీ రేటును అంటారు. సాధారణంగా ఇది 36 శాతం నుంచి 42 శాతం వరకు ఉండొచ్చు. కొనుగోళ్లు, క్యాష్ అడ్వాన్స్‌లకు వేర్వేరు రేట్లు ఉంటాయి. వార్షిక ఫీ మరియు క్రెడిట్ లిమిట్: కార్డు వినియోగానికి బ్యాంకులు వసూలు చేసే ఫీజును వార్షిక ఫీ అంటారు. కొన్ని కార్డుల్లో ఇది మాఫీ అవుతుంది. కార్డు ద్వారా ఖర్చు చేయగల గరిష్ఠ మొత్తాన్ని క్రెడిట్ లిమిట్ అంటారు. ఇది ఆదాయం, క్రెడిట్ స్కోర్ ఆధారంగా నిర్ణయించబడుతుంది.



**మినిమమ్ డ్యూ:** బిల్లులో చూపించే కనీస బకాయి మాత్రమే చెల్లిస్తే లేట్ ఫీజు తప్పించుకోవచ్చు, కానీ మిగిలిన మొత్తంపై అధిక వడ్డీ పడుతుంది. అందుకే పూర్తి బిల్లు చెల్లించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. బిల్లింగ్ సైకిల్ మరియు గ్రేస్ పీరియడ్: ప్రతి 2831 రోజులకు బిల్లింగ్ సైకిల్ ముగియడంతో స్టేట్‌మెంట్ వస్తుంది. బిల్ తేదీ నుంచి డ్యూ డేట్ వరకు ఉన్న వ్యవధినే గ్రేస్ పీరియడ్ అంటారు. ఈ సమయంలో పూర్తి బిల్లు చెల్లిస్తే వడ్డీ పడదు.

# రూ.లక్షకు రూ.45 వేల లాభంండ పోస్ట్ ఆఫీస్ అదిరిపోయే స్కీమ్

హైదరాబాద్ ఫిబ్రవరి 19 ,మన గళం : బ్యాంకులకు దీటుగా.. ప్రభుత్వ భరోసాతో పోస్ట్ ఆఫీస్ ఇప్పుడు లాభాల పంట పండిస్తోంది. కేవలం ఒక లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే ఐదేళ్లలో దాదాపు రూ.45 వేల లాభాన్ని పొందవచ్చు. చక్రవడ్డీ మ్యాజిక్‌తో పెట్టుబడిని సురక్షితంగా పెంచే ఈ పథకం ముఖ్యంగా సామాన్యులను ఆకర్షిస్తోంది. పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ తరహాలో పనిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వ హామీతో పెట్టుబడికి 100 శాతం భద్రత ఉంది. ఖాతాను కనీసం రూ.1,000తో ప్రారంభించవచ్చు. గరిష్ట పెట్టుబడిపై ఎటువంటి పరిమితి లేదు. వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి: 1 సంవత్సరం 6.9%, 2 ఏళ్లు 7.0%, 3 ఏళ్లు 7.1%, 5 ఏళ్లు 7.5%. చాలాబ్యాంకులు 5 ఏళ్ల ఖీణపై 6.5%7% మాత్రమే ఇస్తున్న సమయంలో, పోస్ట్ ఆఫీస్ 7.5% వడ్డీ అందిస్తోంది. వడ్డీని ప్రతి మూడు నెలలకు ఒకసారి లెక్కించి అసలు పెట్టుబడికి కలిపి మళ్లీ వడ్డీ లెక్కిస్తారు. దీని వల్ల సాధారణ వడ్డీ కంటే ఎక్కువ లాభం వస్తుంది. వడ్డీని వార్షికంగా సేవింగ్స్ అకౌంట్‌లో జమ చేసుకోవచ్చు లేదా మెచ్యూరిటీ వద్ద ఒకేసారి పొందవచ్చు. లక్ష రూపాయలను ఐదేళ్ల కాలపరిమితితో డిపాజిట్ చేస్తే వడ్డీ ఆదాయం రూ.44,995 వస్తుంది. మొత్తం పొందే మొత్తం రూ.1,44,995, అంటే సగం డబ్బు వడ్డీ రూపంలోనే అదనంగా లభిస్తుంది. ఐదేళ్ల టైమ్




డిపాజిట్‌కు సెక్షన్ 80జ కింద పన్ను మినహాయింపు లభిస్తుంది. సీనియర్ సిటిజన్లు, యువత, అందరికీ ఒకే రకమైన వడ్డీ రేట్లు వర్తిస్తాయి. సమీపంలోని ఏ పోస్ట్ ఆఫీస్‌లోనైనా ఖాతాను వెంటనే ప్రారంభించవచ్చు.

# భారీ నష్టాలతో స్టాక్ మార్కెట్లు విలవిల....



ముంబై ఫిబ్రవరి 19,మన గళం : అంతర్జాతీయంగా పెరుగుతున్న ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో దేశీయ షేర్ మార్కెట్లు గురువారం తీవ్ర పతనాన్ని నమోదు చేశాయి. పెట్టుబడిదారులు అమ్మకాల బాట పట్టడంతో సూచీలు రెండు వారాల్లో ఎన్నడూ లేనంతగా క్షీణించాయి. ఒక్కరోజులోనే పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.7 లక్షల కోట్ల మేర ఆవిరైనట్లు అంచనా. వ్యాపారం ముగిసే సమయానికి సెన్సెక్స్ సూచీ 1,236 పాయింట్లకు పైగా నష్టపోయి 82,498 స్థాయిలో ముగిసింది. నిఫ్టీ సూచీ 365 పాయింట్లు పడిపోయి 25,454 వద్ద స్థిరపడింది. ఫిబ్రవరి 1 తర్వాత ఇదే అతిపెద్ద ఒక్కరోజు పతనంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. అమెరికాఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిని పెంచడంతో పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతిన్నది. దీనికి తోడు బ్యాంకింగ్, వినియోగ వస్తువుల రంగాల్లో లాభాల స్వీకరణ జరగడం అమ్మకాల ఒత్తిడిని మరింత పెంచింది. కీలక మద్దతు స్థాయిని సూచీలు కోల్పోవడంతో సాంకేతికంగా కూడా అమ్మకాలు వేగవంతమయ్యాయని నిపుణులు తెలిపారు. సెన్సెక్స్‌లోని 30 సంస్థల షేర్లన్నీ నష్టాల్లోనే ముగిశాయి. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్ సంస్థల షేర్లు మూడు శాతం వరకు పడిపోయాయి. మధ్య తరహా సంస్థల సూచీ 1.59 శాతం, చిన్న తరహా సంస్థల సూచీ 1.27 శాతం మేర తగ్గాయి. రంగాలవారీగా రియల్ ఎస్టేట్, మీడియా, వాహన రంగాలు అత్యధికంగా రెండు శాతం వరకు నష్టపోయాయి. మరోవైపు విదేశీ పెట్టుబడి సంస్థలు దేశీయ ఈక్విటీ మార్కెట్ నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నాయి. ఫిబ్రవరి తొలి పక్షంలోనే వారు సుమారు రూ.10,956 కోట్ల విలువైన సమాచార సాంకేతిక రంగ షేర్లను విక్రయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులు, ముడి చమురు ధరల అస్థిరత సమీప భవిష్యత్తులో కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# రూ.10 లక్షల కోట్ల పెట్టుబడి..



ముంబై ఫిబ్రవరి 19 ,మన గళం : దేశంలో కృత్రిమ మేధస్సు రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రిలయన్స్ సమూహం భారీ పెట్టుబడి ప్రణాళికను ప్రకటించింది. రాబోయే ఏడు సంవత్సరాల్లో కృత్రిమ మేధస్సు రంగంలో రూ.10 లక్షల కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ అధినేత ముకేశ్ అంబానీ వెల్లడించారు. ఈ పెట్టుబడి కేవలం వ్యాపార లాభాల కోసమే కాకుండా, దేశ నిర్మాణానికి దీర్ఘకాలిక ఆర్థిక విలువను సృష్టించేందుకేనని ఆయన స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు రంగంలో ప్రస్తుతం ప్రధాన సవాలు గణన వనరుల కొరత మరియు అధిక వ్యయం అని అంబానీ పేర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు జియో ఆధ్వర్యంలో మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు.

గిగావాట్ స్థాయి దత్తాంశ కేంద్రాలు : జామ్‌నగర్‌లో గిగావాట్ స్థాయి కృత్రిమ మేధస్సుకు అనుకూలమైన దత్తాంశ కేంద్రాల నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. 2026 సంవత్సరం ద్వితీయార్థంలో 120 మెగావాట్ల సామర్థ్యం అందుబాటులోకి రానుందని వివరించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరింత విస్తరణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

హరిత విద్యుత్‌పై దృష్టి : సంస్థకు ఉన్న హరిత విద్యుత్ సామర్థ్యాన్ని వినియోగించి కృత్రిమ మేధస్సు రంగానికి తక్కువ వ్యయంతో శక్తి అందించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మరియు కచ్ ప్రాంతాల్లోని సౌర విద్యుత్ కేంద్రాల నుంచి దాదాపు 10 గిగావాట్ల హరిత శక్తి సిద్ధంగా ఉందని వెల్లడించారు. దీని ద్వారా శక్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా అంచు గణన వ్యవస్థ : దేశవ్యాప్తంగా అంచు గణన వ్యవస్థను ఏర్పాటు చేసి, గ్రామీణ ప్రాంతాల వరకు కృత్రిమ మేధస్సు సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో వేగవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. అన్ని భారతీయ భాషల్లో ప్రపంచ స్థాయి కృత్రిమ మేధస్సు సామర్థ్యాన్ని సాధించడం తమ లక్ష్యమని అంబానీ పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు ఉద్యోగాలను తగ్గించదని, కొత్త నైపుణ్యాలతో కూడిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భరోసా ఇచ్చారు. దేశంలోని నూతన సంస్థలు, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలతో పాటు ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక సంస్థలతో భాగస్వామ్యంగా పనిచేస్తామని వెల్లడించారు. ఈ భారీ పెట్టుబడితో కృత్రిమ మేధస్సు శతాబ్దంలో భారత్‌ను ముందంజలో నిలిపే దిశగా రిలయన్స్ సమూహం కీలక అడుగు వేసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఏసీ - కూలర్.. సమ్మర్‌లో ఏది బెస్ట్..?

హైదరాబాద్ ఫిబ్రవరి 19 ,మన గళం : తెలుగు రాష్ట్రాల్లో వేసవి రాకముందే ఎండలు తీవ్రత పెంచుతున్నాయి. ఫిబ్రవరిలోనే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు గదులను చల్లగా ఉంచే పరికరాల కొనుగోలుపై ఆలోచిస్తున్నారు. గాలి చల్లబరిచే యంత్రం (ఏసీ) తీసుకోవాలా? లేక గాలి శీతలీకరణ పరికరం (కూలర్) సరిపోతుందా? అనే సందేహం చాలా మందిలో ఉంది. ధర, విద్యుత్ వినియోగం, నిర్వహణ, ఆరోగ్య ప్రభావం వంటి అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఖర్చు పరంగా తేడా :** మంచి నాణ్యత గల గాలి చల్లబరిచే యంత్రం కొనాలంటే కనీసం రూ.30,000 నుంచి రూ.75,000 వరకు వెచ్చించాల్సి ఉంటుంది. దీనికి అమరిక ఖర్చులు కూడా అదనంగా ఉంటాయి. మరోవైపు గాలి శీతలీకరణ పరికరాలు రూ.5,000 నుంచి రూ.15,000 లోపే అందుబాటులో ఉంటాయి. వీటికి ప్రత్యేక అమరిక అవసరం ఉండదు. తక్కువ బడ్జెట్ ఉన్నవారికి ఇది అనుకూల ఎంపికగా భావిస్తున్నారు.

**విద్యుత్ వినియోగం :** ఒక టన్ సామర్థ్య గాలి చల్లబరిచే యంత్రాన్ని రోజుకు 10 గంటలు ఉపయోగిస్తే సుమారు 15 యూనిట్ల విద్యుత్ వినియోగమవుతుంది. యూనిట్ ధర రూ.10గా లెక్కిస్తే రోజుకు రూ.150, అంటే నెలకు సుమారు రూ.4,500 ఖర్చవుతుంది. గాలి శీతలీకరణ పరికరం గంటకు కేవలం 0.18 యూనిట్ల విద్యుత్ మాత్రమే వినియోగిస్తుంది. రోజుకు 10 గంటలు వాడినా నెలకు సుమారు రూ.540 మాత్రమే బిల్లు వచ్చే అవకాశం ఉంది. అంటే గాలి చల్లబరిచే యంత్రంతో పోలిస్తే ఇది దాదాపు ఎనిమిది రెట్లు తక్కువ ఖర్చు.

**నిర్వహణ సౌలభ్యం :** గాలి చల్లబరిచే యంత్రానికి ప్రతి సంవత్సరం సేవలందించాలి. గ్యాస్ నింపడం, వడపోత శుభ్రపరచడం వంటి పనులకు నిపుణుల సహాయం అవసరం. గాలి శీతలీకరణ పరికరం నిర్వహణ మాత్రం సులభం. ఇంట్లోనే శుభ్రపరచుకోవచ్చు. ఒక గది నుంచి మరో గదికి సులభంగా మార్చుకోవచ్చు.

**ఆరోగ్యపరమైన అంశాలు :** గాలి చల్లబరిచే యంత్రంలో ఎక్కువసేపు ఉండటం వల్ల చర్మం పొడిబారడం, కళ్లకు ఇబ్బందులు కలగడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. గదిలోని గాలినే పునర్వినియోగం చేయడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారికి అసౌకర్యం కలగవచ్చు. గాలి శీతలీకరణ పరికరం బయటి గాలిని లోపలికి పంపుతుంది కాబట్టి తేమ కొంతమేర ఉంటుంది. అయితే నీటి ట్యాంకును ప్రతిరోజూ శుభ్రం చేయకపోతే దోమలు, క్రిములు పెరిగే ప్రమాదం ఉంది.




**తుది ఎంపిక :** గది పూర్తిగా మూసివేసి ఉండి, అధిక చల్లదనం అవసరమైతే గాలి చల్లబరిచే యంత్రం అనుకూలం. గాలి రాకపోకలు ఉండే గది అయితే తక్కువ ఖర్చుతో గాలి శీతలీకరణ పరికరం సరిపోతుంది. అవసరాలు, బడ్జెట్, వినియోగం దృష్ట్యా సరైన ఎంపిక చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## ఆ తెలుగు హీరోకే లిప్‌లాక్ ఇస్తా..




హైదరాబాద్ ఫిబ్రవరి 19,మన గళం, : అభిమానులు ముద్దుగా "మిల్కీ బ్యూటీ" అని పిలుచుకునే తమన్నా భాటియా ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా గడుపుతోంది. తెలుగు, తమిళంతో పాటు హిందీ చిత్రాల్లోనూ నటిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. కథానాయికగా మాత్రమే కాకుండా ప్రత్యేక గీతాల్లోనూ మెప్పిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. కొన్ని సందర్భాల్లో ఆమె చేసిన ప్రత్యేక గీతాలే ఎక్కువ ప్రాచుర్యం తెచ్చిపెట్టినట్టు సినీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.తెలుగులో తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగిన తమన్నా, 'శ్రీ' చిత్రంతో ప్రవేశించి, 'హ్యాపీ డేస్' సినిమాతో మంచి గుర్తింపు పొందింది. ఆ చిత్రం విజయవంతం కావడంతో వరుస అవకాశాలు ఆమెను వరించాయి. ప్రముఖ హీరోల సరసన నటిస్తూ కొన్నేళ్ల పాటు తెలుగు చిత్రసీమలో తనదైన స్థానాన్ని నిలబెట్టుకుంది. అనంతరం హిందీ చిత్రరంగంలోకి అడుగుపెట్టిన తర్వాత తెలుగులో అవకాశాలు కొంత తగ్గినట్టు ప్రచారం జరిగింది.

ఇటీవల ఓ సంభాషణ కార్యక్రమంలో ఆమె చేసిన సరదా వ్యాఖ్యలు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ముద్దు సన్నివేశం చేయాల్సి వస్తే ఒక తెలుగు హీరోతోనే చేస్తానని చెప్పినట్లు పాత వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచుకుంటున్నారు. ఆ హీరో మరెవరో కాదు విజయ్ దేవరకొండ అని అభిమానులు గుర్తుచేస్తున్నారు. ఆ వ్యాఖ్యలు సరదాగా చేసినవేనని ఆమె అభిమాన వర్గం చెబుతోంది. ఇదిలా ఉండగా విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం ఈ నెల 26న జరుగనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో తమన్నా పాత వ్యాఖ్యలు మరోసారి చర్చకు దారితీశాయి.ఖ

## వివాదానికి తెర..

హైదరాబాద్ ఫిబ్రవరి 19 ,మన గళం : మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఘూస్‌ఖోర్ పండత్' చిత్రంపై నెలకొన్న వివాదం దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యంతో కీలక మలుపు తిరిగింది. సినిమా పేరులో ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని కించపరిచే భావం ఉందంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరుగగా చిత్రబృందం పేరు మార్పుకు అంగీకరించింది. విచారణ సందర్భంగా దర్శకుడు నీరజ్ పాండే తరఫు న్యాయవాదులు ధర్మాసనానికి హామీ ఇస్తూ, ప్రస్తుతం ఉన్న సినిమా పేరును వెంటనే ఉపసంహరించుకుంటామని తెలిపారు. ఎవరి మనోభావాలను దెబ్బతీయడం తమ ఉద్దేశ్యం కాదని, సమాజంలో ఏ వర్గాన్నీ అవమానించే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. కొత్త పేరుతో ప్రమాణపత్రం సమర్పిస్తామని వెల్లడించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ భావప్రకటన స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉన్న హక్కే అయినప్పటికీ, అది ఇతరుల గౌరవాన్ని దెబ్బతీయకుండా ఉండాలని సూచించింది. సినిమా పేరు మార్పు పూర్తైన తర్వాతే చిత్ర పరిశీలన మండలి ప్రక్రియ కొనసాగాలని స్పష్టం చేసింది. అప్పటి వరకు విడుదలకు అనుమతి ఉండదని తెలిపింది. మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి నీరజ్ పాండేతో పాటు రితేశ్ షా సంయుక్తంగా దర్శకత్వం వహించారు. పేరు మార్పుతో వివాదానికి పూర్తిగా తెరపడుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.




## 'మిరాకిల్' సెట్స్‌లోకి హెబ్బా పటేల్

హైదరాబాద్ ఫిబ్రవరి 19 ,మన గళం, టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న నటి హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న యాక్షన్ ప్రధాన చిత్రం మిరాకిల్ చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. వినూత్న కథాంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న దర్శకుడు ప్రభాస్ నిమ్మల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గతంలో 'సత్య గ్యాంగ్', 'ఫైటర్ శివ' వంటి చిత్రాలతో తనదైన ముద్ర వేసుకున్న ఆయన, ఈసారి మరింత విభిన్నమైన యాక్షన్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే రెండు విడతల చిత్రీకరణ పూర్తయ్యింది. మూడో విడత చిత్రీకరణ ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ కీలక సన్నివేశాల్లో పాల్గొననున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. యాక్షన్, భావోద్వేగాలు, కుటుంబ నేపథ్యంలో సాగే అంశాలను సమతుల్యం చేస్తూ ఈ కథను రూపొందించినట్లు సమాచారం. సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరోగా రణధీర్ భీసు నటిస్తుండగా, సీనియర్ నటులు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర ప్రతినాయకుడిగా పరిచయం అవుతున్నారు. అలాగే ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, కథనం మాత్రమే కాకుండా సంగీతాన్ని కూడా స్వయంగా ప్రభాస్ నిమ్మల అందించడం విశేషం. యాక్షన్ ఘట్టాలను ప్రత్యేకంగా రూపకల్పన చేస్తున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న పోరాట సన్నివేశాలు ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. హెబ్బా పటేల్ ఈ చిత్రంలో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్ర కావడంతో ఆమె అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. కథలో మలుపులు, భావోద్వేగ సన్నివేశాలు, ఉత్కంఠభరిత ఘట్టాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని చిత్రబృందం చెబుతోంది. మొత్తంగా యాక్షన్, భావోద్వేగాలు, వినోదం మేళవింపుతో తెరకెక్కుతున్న "మిరాకిల్" చిత్రం విడుదలైన తర్వాత బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని సాధిస్తుందో అన్న ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.




## కల్ట్‌తో విశ్వక్ కొత్త ప్రయోగం..




హైదరాబాద్ ఫిబ్రవరి 19 ,మన గళం : మాస్ కా దాస్‌గా గుర్తింపు పొందిన విశ్వక్ సేన్ మరోసారి దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం కల్ట్. ఇప్పటికే ఆయన తెరకెక్కించిన ఫలక్‌నుమా దాస్, దాస్ కా దమ్కీ చిత్రాలు మంచి స్పందన అందుకున్న నేపథ్యంలో ఈ సినిమాపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఉత్కంఠభరితమైన, సాహసోపేతమైన కథాంశంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ సినిమాతో ఏకంగా 40 మంది కొత్త నటీనటులను వెండితెరకు పరిచయం చేయడం విశేషంగా మారింది. కథానాయికగా గాయత్రి భరద్వాజ్ నటిస్తున్నట్లు సమాచారం. వియత్నాంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా, నేటి యువతను ఆకట్టుకునేలా కథను విశ్వక్ స్వయంగా రాసి తెరకెక్కించినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచాయి. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అఈ చిత్రానికి కేజీఎఫ్ ద్వారా ప్రసిద్ధి చెందిన రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. సంభాషణలను ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ రాస్తున్నారు. సందీప్ కాకర్ల, కరాటే రాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, ఆంగ్లం, జపనీస్, స్పానిష్ భాషల్లో కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఒకే సినిమాతో నలభై మంది కొత్త ముఖాలను పరిచయం చేయడం ద్వారా విశ్వక్ సేన్ మరో వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టినట్లు సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## విజయ్ రష్మిక పెళ్లి కార్డ్ బాక్స్‌లో విలువైన కానుకలు..

హైదరాబాద్ ఫిబ్రవరి 19 ,మన గళం : టాలీవుడ్‌లో అభిమానులు ఎంతో ప్రేమగా చూసే జంటగా పేరుగాంచిన విజయ్ దేవరకొండ రష్మిక మందాన వివాహ వేడుకలకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నట్లు సమాచారం. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నగరంలోని ఓ అద్భుతమైన రాజభవనంలో ఈ వివాహం సన్నిహిత కుటుంబ సభ్యులు, అత్యంత ఆత్మీయుల సమక్షంలో జరుగనుందని తెలుస్తోంది. అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ తారాగణ హోటల్‌లో విందు వేడుకను ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే పెళ్లి ఆహ్వాన పత్రికలను ఎంపిక చేసిన అతిథులకు అందజేస్తున్నారు. అయితే ఈ ఆహ్వాన పత్రిక రూపకల్పనే ఇప్పుడు చర్చనీయాంశమైంది. సాధారణ కార్డు తరహాలో కాకుండా ప్రత్యేకంగా రూపొందించిన విలాసవంతమైన పెట్టెలో ఆహ్వాన పత్రికను పంపిస్తున్నారు. ఈ ప్రత్యేక పెట్టెలో పెళ్లి కార్డుతో పాటు అతిథులకు అనేక కానుకలను కూడా చేర్చారు. రష్మిక ప్రారంభించనున్న సువాసన ద్రవ్యం శ్రేణికి సంబంధించిన "నేషనల్ క్రష్" పేరుతో చిన్న సువాసన సీసాను అందిస్తున్నారు. అదనంగా చేతులు, కాళ్ల సంరక్షణకు ఉపయోగించే ఆయుర్వేద క్రీమ్‌ను కూడా ఉంచారు. విజయ్‌కు చెందిన ప్రసిద్ధ "రౌడీ" బ్రాండ్ దుస్తులలో ఒక ప్రత్యేక పైదుస్తిని పెట్టెలో చేర్చినట్లు సమాచారం. అలాగే జీడిపప్పు ప్యాకెట్, మిఠాయిల పెట్టెను కూడా అందిస్తున్నారు. ఈ విలాసవంతమైన ఆహ్వాన పెట్టె తయారీకి గణనీయమైన వ్యయం అయ్యి ఉండవచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఉదయ్‌పూర్‌లో జరిగే వివాహం సంప్రదాయబద్ధంగా, రాజసంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.



# ఇటలీపై వెస్టిండీస్ విజయం...

## అజేయంగా సూపర్-8లోకి!

హైదరాబాద్ ఫిబ్రవరి 19,మన గళం, : టీ20 ప్రపంచకప్ 2026లో వెస్టిండీస్ జట్టు తన జైత్రయాత్రను కొనసాగించింది. గురువారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ఇటలీపై 42 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా సూపర్-8 దశలోకి ప్రవేశించింది. కెప్టెన్ షాయ్ హోప్ అద్భుత ఇన్నింగ్స్‌కు తోడు, బౌలింగ్‌లో షామార్ జోసెఫ్ రాణించడం విండీస్ విజయానికి ప్రధాన కారణమైంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లు బ్రెండన్ కింగ్, హెట్‌మేయర్ త్వరగా ఔటయ్యారు. అయితే కెప్టెన్ షాయ్ హోప్ సమయోచితంగా ఆడుతూ 46 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 75 పరుగులు సాధించాడు. రోస్టన్ చేజ్‌తో కలిసి విలువైన భాగస్వామ్యం నెలకొల్పి జట్టును నిలబెట్టాడు. చివర్లో షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, మాథ్యూ ఫోర్డ్ వేగంగా పరుగులు జోడించడంతో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో
6 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ఇటలీ బౌలర్లలో క్రిషన్ కాలుగమగే, బెన్ మనేంటీ చెరో రెండు వికెట్లు తీశారు. 166 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇటలీకి ఆరంభం నుంచే కష్టాలు మొదలయ్యాయి. ప్రారంభ ఓవర్లలోనే కీలక వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది. జేజే స్మట్స్, బెన్ మనేంటీ కొంతసేపు ప్రతిఘటించినా, విండీస్ బౌలర్ల కట్టుదిట్టమైన దాడికి ఇటలీ బ్యాటర్లు నిలవలేకపోయారు.



## వరుస వికెట్లతో వరుణ్ చక్రవర్తి అరుదైన రికార్డ్



అహ్మదాబాద్ ఫిబ్రవరి 19,మన గళం, : టీమిండియా స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అంతర్జాతీయ టీ20ల్లో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో వికెట్లు తీసిన తొలి భారత స్పిన్నర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డును సమం చేశాడు. టీ20 ప్రపంచ కప్ 2026లో అద్భుత ఫామ్‌లో ఉన్న వరుణ్, ఇప్పటివరకు తొమ్మిది వికెట్లు పడగొట్టి జట్టుకు కీలకంగా మారాడు. బుధవారం అహ్మదాబాద్ వేదికగా నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్లు సాధించడం ద్వారా ఈ రికార్డును అందుకున్నాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన పోరులో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. తన మిస్టరీ స్పిన్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టిన వరుణ్, పవర్‌ప్లే చివరి ఓవర్ నాలుగో బంతికి నెదర్లాండ్స్ ఓపెనర్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వికెట్‌తో అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా 17 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ తీసిన తొలి భారత స్పిన్నర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇదివరకు అర్ష్‌దీప్ సింగ్ జూన్ 2024 నుంచి డిసెంబర్ 2025 మధ్య వరుసగా 17 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ సాధించి రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు వరుణ్ కూడా అదే స్థాయిని అందుకున్నాడు. 2025 నుంచి నెదర్లాండ్స్ మ్యాచ్ వరకు వరుసగా 17 మ్యాచ్‌ల్లో మొత్తం 31 వికెట్లు పడగొట్టి తన స్థిరత్వాన్ని చాటాడు. ఈ జాబితాలో మూడో స్థానంలో టీమిండియా మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా ఉన్నాడు. ఆయన వరుసగా 13 మ్యాచ్‌ల్లో కనీసం ఒక వికెట్ సాధించాడు. వరుణ్ చక్రవర్తి ప్రదర్శనతో టీమిండియా బౌలింగ్ విభాగం మరింత బలపడిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తేనెటీగల దాడిలో క్రికెట్ అంపైర్ మృతి..



హైదరాబాద్ ఫిబ్రవరి 19,మన గళం: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఉన్నావ్ జిల్లాలో జరిగిన విషాద ఘటనలో తేనెటీగల దాడికి గురై ఒక క్రికెట్ అంపైర్ మృతి చెందగా, సుమారు ఇరవై మంది ఆటగాళ్లు గాయపడ్డారు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం శుక్లాగంజ్ ప్రాంతంలోని సప్రూ మైదానంలో చోటుచేసుకుంది. కాన్పూర్‌కు చెందిన 65 ఏళ్ల మానిక్ గుప్తా స్థానిక మ్యాచ్‌కు అంపైరింగ్ చేస్తుండగా అకస్మాత్తుగా తేనెటీగల గుంపు మైదానంలోకి దూసుకువచ్చి ఆటగాళ్లు, అధికారులు, ప్రేక్షకులపై దాడి చేసింది. ఒక్కసారిగా తేనెటీగలు చుట్టుముట్టడంతో మైదానంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రాణభయంతో ఆటగాళ్లు, ప్రేక్షకులు అక్కడి నుంచి పరుగులు తీశారు. దాడిలో అంపైర్ మానిక్ గుప్తాకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే స్పృహ కోల్పోయారు. వెంటనే ఆయనను శుక్లాగంజ్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అనంతరం కాన్పూర్‌లోని లాలా లజ్‌పత్ రాయ్ ఆసుపత్రికి మార్చినా, చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మరో అంపైర్‌కు కూడా గాయాలయ్యాయి. ఈ ఘటనలో సుమారు ఇరవై మంది ఆటగాళ్లు తేనెటీగల కాట్లకు గురై చికిత్స పొందుతున్నారు. మైదానంలో మ్యాచ్ జరుగుతున్న సమయంలో సమీపంలో ఉన్న చెట్ల వద్ద గూళ్లు కదలికలకు గురవడంతో ఈ దాడి జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. అంపైర్ మానిక్ గుప్తా మృతిపై కాన్పూర్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు ఎస్ ఎన్ సింగ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో కూడా ఆయన శరీరంపై తేనెటీగలు అంటిపెట్టుకుని ఉన్నాయని తెలిపారు. ఈ ఘటన స్థానిక క్రీడా వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

## ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ డకౌట్లు..



హైదరాబాద్ ఫిబ్రవరి 19,మన గళం: టీ20ల్లో నంబర్ వన్ స్థాయికి ఎదిగిన అభిషేక్ శర్మపై ప్రపంచకప్‌కు ముందు భారీ అంచనాలు నెలకొన్నాయి. దూకుడైన ఆటతీరుతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే ఈ యువ ఓపెనర్ భారత జట్టు మూడో కప్పు సాధనలో కీలక పాత్ర పోషిస్తాడని అభిమానులు, సెలెక్టర్లు విశ్వసించారు. అయితే మెగా టోర్నీలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులతో ఔటై హ్యాట్రిక్ డకౌట్లు నమోదు చేసి నిరాశ కలిగించాడు. అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో మొదటి ఓవర్లోనే ఔటైన అభిషేక్, పాకిస్తాన్‌తో మ్యాచ్‌లోనూ ఖాతా తెరవకుండానే వెనుదిరిగాడు. నెదర్లాండ్స్‌పై కూడా అదే కథ పునరావృతమైంది. దీంతో లీగ్ దశలో మూడు మ్యాచ్‌ల్లోనూ ఒక్క పరుగూ చేయలేకపోయాడు. ఈ ఏడాదిలోనే ఐదుసార్లు సున్నాకే పరిమితమవడం గమనార్హం. ఒక క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక డకౌట్లు సాధించిన భారత ఆటగాళ్ల జాబితాలో అతడు చేరాడు. స్వదేశంలో జరుగుతున్న ఈ ప్రపంచకప్‌లో పవర్‌ప్లేలో వేగంగా పరుగులు సాధించడం అతడి బాధ్యతగా భావించారు. రెండు వందలకుపైగా స్ట్రైక్‌రేట్‌తో ఆడగల సామర్థ్యం ఉన్న అభిషేక్ మొదటి బంతి నుంచే దాడి చేయాలని ప్రయత్నిస్తాడు. అయితే అదే తత్వం ఇప్పుడు అతనికి సమస్యగా మారింది. ప్రత్యర్థి బౌలర్లు స్పష్టమైన ప్రణాళికతో అతడి వికెట్‌పై దృష్టి పెట్టగా, అభిషేక్ తన ఆటశైలిలో మార్పు చేయకపోవడం విమర్శలకు దారి తీసింది. పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ అర్ధశతకంతో జట్టును గెలిపించగా, అభిషేక్ వైఫల్యం పెద్దగా కనిపించలేదు. కానీ కీలక దశలో ఇలాంటి ప్రదర్శన కొనసాగితే జట్టుకు ఇబ్బందులు తప్పవని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మాజీ క్రికెటర్లు కూడా పరిస్థితిని అంచనా వేసుకుని ఆడాలని సూచిస్తున్నారు. బంతిని గమనించి ఆడితే అతడి ప్రతిభ వెలుగులోకి వస్తుందని అభిప్రాయపడుతున్నారు.

# మహిళా క్రికెట్‌లో మహారాణి..

హైదరాబాద్ ఫిబ్రవరి 19,మన గళం, వన్డే ప్రపంచకప్ విజయంతో భారత మహిళా క్రికెట్ సుదీర్ఘ కలను సాకారం చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ మరో చారిత్రాత్మక ఘనతను అందుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రికెటర్‌గా నిలిచి అరుదైన రికార్డు సృష్టించింది. ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో బరిలోకి దిగడంతో ఆమె ఈ మైలురాయిని అందుకుంది. న్యూజిలాండ్ సీనియర్ బ్యాటర్ సుజీ బేట్స్ రికార్డును అధిగమిస్తూ 356వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన భారత కెప్టెన్ చరిత్రలో నిలిచింది. ఇప్పటివరకు ఆమె ఆరు టెస్టులు, 161 వన్డేలు, 189 టీ20 మ్యాచ్‌లు ఆడింది. అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళా క్రికెటర్ల జాబితాలో ఎలీసా పెర్రీ 349, మిథాలీ రాజ్ 333, చార్లొట్టే ఎడ్వర్డ్స్ 309, సోఫీ డెవినె 305 మ్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన హర్మన్‌ప్రీత్, తక్కువ కాలంలోనే మూడు ఫార్మాట్లలోనూ కీలక ఆటగాడిగా ఎదిగింది. 2012లో తొలిసారి ఆసియా కప్‌లో జట్టుకు నాయకత్వం వహించింది. 2016లో మూడు ఫార్మాట్లకూ సారథిగా ఎంపికైంది. ఆమె నాయకత్వంలో భారత జట్టు 2020లో పొట్టి ప్రపంచకప్ ఫైనల్ చేరి చరిత్ర సృష్టించింది. తాజాగా వన్డే ప్రపంచకప్ గెలిపించి దేశానికి తొలి ప్రధాన అంతర్జాతీయ కప్పును అందించింది. పంజాబ్ రాష్ట్రంలోని మొగా గ్రామంలో 1989 మార్చి 8న జన్మించిన హర్మన్‌ప్రీత్ చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకుంది. తండ్రి హర్మీందర్ సింగ్ ప్రోత్సాహంతో క్రికెట్‌ను లక్ష్యంగా ఎంచుకుంది. కమల్దీష్ సింగ్ సోధీ శిక్షణలో అబ్బాయిలతో కలిసి సాధన చేస్తూ తన ప్రతిభను మెరుగుపరుచుకుంది. దూకుడైన ఆటతీరుతో మధ్య క్రమంలో జట్టుకు బలంగా నిలిచింది. దేశీయ స్థాయిలోనూ ఆమె సత్తా చాటింది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు నాయకత్వం వహించి రెండు కప్పులు సాధించి పెట్టింది. స్థిరమైన ప్రదర్శన, ధైర్యవంతమైన నాయకత్వంతో మహిళా క్రికెట్‌లో మహారాణిగా హర్మన్‌ప్రీత్ కౌర్ నిలిచింది.




Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.